4వ వారం

# తొవ్వ కోసం

## బుర్ర రాములు

నా ఎల్లేష్... నా సంటోడు సచ్చిండు. మొన్న వారం రోజుల కింద ఎల్లేష్ ఇంటికి పోయినప్పుడు ఎల్లేష్ తల్లి... 'రాబిడ్డా రా!... నా సంటోడు ఇంటెనుక తానం జేత్తాండు... బిడ్డా... నువ్వేమో సదవబడ్తివి, ఎల్లేసేమో సదువాపి మమ్ముల్లను సారబట్టె. మేము బతుకపోతమా?

వాడు కూడా సదివితే ఎంత మంచిగుంటది... విన్ను సూతఉంటే ఎల్లేఃకు మేము అన్యాయం సేత్తున్నంటుందయ్యా!' అని తన బాధను చెప్పకునె.

'ఏమయ్యా... ఎక్కడికి పోతవు? ఇప్పటికి స్టేజి దాటినం... టికెట్ తీసుకోవా?' అని భుజం పట్టి కదపడంతో తనెక్కడుందో తెల్సింది. జేబులో నుండి డబ్బులు తీసిచ్చాడు. వావిలాలకు టికెట్టివ్వమన్నాడు.



'రైట్'... అని కండక్టర్ అనగానే బస్సు బయలు దేరింది.

'రైట్' నువ్వన్నదే రైట్...

చంద్రయ్య చెప్పిన వాదనను సమర్థిస్తూ రెండు నెలల క్రితం సూరన్న దళం దగ్గర కూర్చున్న సందర్భంలోని దృశ్యంపై తెర తొలగింది...

"ప్రజలారా! కామ్రేడ్స్ మేము ఎవరిమో మీకు తెలుసు. నక్సల్బరీ బిడ్డలం న్యాయానికి గుర్తులం. మూడు దశాబ్దాలుగా భూమి భక్తి, విముక్తి కోసం సాగే పోరాటంలో నేలకొరిగిన వేలాది మంది అను చరుల వారసులం. ప్రజల సమస్యల్ని ప్రజలతోనే పరిష్కరించే జన పోరు అన్నలం... ఈ రోజిక్కడ ప్రజా కోర్టు పెట్టినం. ఈ ప్రజా కోర్టులో గట్టయ్య భూమిల నుండి పోయే తొవ్వ గురించి మాట్లాడు కుందాము' అని దళ నాయకుడు

సూరన్న అందరినీ కలియజూశాడు. ప్రజలంతా ఊపిరి బిగపట్టి వింటున్నారు.

"ప్రజలారా! మీకు తెలుసు గట్టయ్య భూస్వామికాడు. నిజానికి అతడు భూమిని ఈ మధ్యనే ఎంపేడు దొర నుంచి కొన్నాడు. అది ఆరు ఎకరాలుంటుంది. ఈ భూమిని తన రెక్కల కష్టంతోనే కొన్నాడని కూడా మీకు తెలుసు. గౌడ వృత్తిని చేసుకుంటూ కూడబెట్టిన సొమ్ముతో కొన్నాడని నేను చెప్పనవసరం లేదు. అయితే అతను ఆ భూమిని కొని ఐదు సంవత్సరమే. సమస్యేమిటంటే భూస్వామి భూమి పడావుగా వున్నప్పుడు మీరంతా ఆ భూమి నుండే నడిచేవాళ్ళు. ఇప్పుడు అది పొలంగా చేయడం వలన మిమ్మల్ని పాత తొవ్వగుండా నడవొద్దని, గట్టయ్య చెప్పాడు. అంతే కదా?" అని ప్రశ్నించి జవాబు ఆశించకుండానే ఊరన్న మాట్లాడటం కొనసాగించాడు.

"... మరి రెక్కల కష్టంతో కొన్న భూమిలో ఈ చివర నుండి ఆ చివర వరకు భూమిని రెండు ముక్కలుగా చేసే తొవ్వను ఎందుకుండనిస్తడు? కాబట్టి మీరు ఇంకొక తొవ్వను వేసుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. ఏమంటారు?" అని అడిగాడు. కూర్చున్న వాళ్ళంతా మూతులు బిగబట్టి చూస్తున్నారే కాని మాట్లాడలేదు.

"చెప్పండే! చెప్పండి. మీరు మీ అభిప్రాయాలేమిటో చెప్పాలి. నేను చెప్పిన దాంట్లో ఏమైనా తప్పుందా?" అని సూరన్న ప్రశ్నించాడు. కొద్దిసేపు మౌనం దూరంగా బూర్నపల్లి దిక్కు నుండి కుక్కలు మొరిగిన శబ్దం వినపడుతున్నది. దళ సభ్యులంతా చెవులు రిక్కించి విన్నారు. సూరన్న ఒక దళ సభ్యుడిని పిలిచి శబ్దం వచ్చిన వైపు సెంట్రి ఉన్నాడా? లేదా? అని వాకబు చేశాడు. ఉన్నాడని చెప్పినంక తృప్తిగా గాలిపీల్చి..." ...చెప్పండి అలా మౌనంగా కూర్చుంటే ఎలా?" అని జవాబు చెప్పాల్సి ఉంటుందనే ధ్వనితో ప్రశ్నించాడు. చంద్రయ్య లేచాడు. అందరూ చంద్రయ్య వైపు చూస్తున్నారు. గట్టయ్య మనసు కీడు శంకించింది. 'అన్నలకు దండాలు, సూరన్న చెప్పింది నిజమే, గట్టయ్య తన రెక్కల కష్టంతోనే భూస్వామి

భూమిని కొన్నాడు. కానీ ఆ భూమిలో ప్రజలు నడిచే తొవ్వ ఉంది. ఆ తొవ్వను ఇప్పుడు మూస్తావంటే ఎలా? ఈ తొవ్వనుండే నడుస్తది. గట్టయ్య ఇప్పుడు ఆ తొవ్వను దున్నితే మనంనడిచేది ఎట్లా? మన ఊరుకు తూర్పు నుండి డాంబరు రోడ్డు వచ్చింది కదా! ఇపుడు ఈ తొవ్వ అవసరం ఏమిటి అని అడగచ్చు. మీకందరకు తెల్సిందే మన సంబంధాలన్నీ. ఈ తొవ్వతో కలిపే ఊళ్ళకే వున్నవి. మనం పిల్లనిచ్చుకోవడం, తెచ్చుకోవడం అంతా ఇటు వైపునేనన్న సంగతి మనకెరుకే. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అన్నీ ఈ తొవ్వ గుండానే తెచ్చుకుంటాం. ఇక మన పంటలన్నీ ఈ తొవ్వ మీదనే మార్కెటుకు పోల్నాయె.మన పోరగాండ్లను చదివివ్వడానికి జమ్మికంటకు, హుజు రాబాద్లకే ఎక్కువ పంపుచుంటిమి. గంతెందుకు మన ఊరోళ్ళు బొగ్గు బావులకు పోవాలంటే రావాలంటే ఈ తొవ్వే గదా దగ్గర! సూరన్నా ఒక్క మాటలో చెప్పాలంటే మా బతుకు దెరువంతా కరీంనగర్ మీదుంటే పన్నులు కట్టేది వరంగల్ కాయె! మరి గింత ముఖ్యమైన తొవ్వను మీరు బందు చెయ్యంటే ఎట్లా?" అని సూరన్నను చూస్తూ చంద్రయ్య ముగించాడు.

కూర్చున్న వాళ్ళల్లో ఒక గట్టయ్య మొఖం తప్ప అందరి ముఖాలు బరవు దించుకున్నట్లు కని పిస్తున్నాయి. చంద్రయ్యకు తాను చెప్పింది అర్థం కాలేదనే ధ్వనితో సూరన్న "నేను ఇటు తొవ్వ ఉండొద్దన్నానా? గట్టయ్య భూమిలకెల్లి పొయ్యె తొవ్వకు బదులు ఇంకొక తొవ్వ వేసుకుందామంటున్నా"

"ఇప్పుడున్న తొవ్వ గాకుంట ఇంక ఎక్కడేత్తరే" చంద్రయ్య ప్రశ్న. "ఎందుకు లేదు? ఈ ఊరోళ్ళ కందరికీ తొవ్వగావాలంటే ఈ ఊరోళ్ళందరూ భూమినివ్వాలి. ఇప్పుడున్న తొవ్వకు కుడివైపున పంట కాలువ ఉంది కదా!... ఆ పంట కాలువను తొవ్వగా మారుస్తము. అప్పుడు అందరం నడిచే తొవ్వ కోసం ఎక్కువ మంది భూమి



# చెప్పులు కుట్టేవాడు



(29వ పేజీ తరువాయి)

పొద్దున్న తగ్గినట్టుం డేది. పొద్దుగూకే తలికి ఎక్కడనుంచి వచ్చేవదో, గుడిసంతా గోల అయిపోయింది. పిల్లల్ని ఆక ట్టటం నాతరం కాలేదు. పని మీదకు మనసే పోయేది కాదు. ఒకరోజు, కాదు గూడదని పట్టు పట్టి డాక్టేరు దగ్గరకు తీసుకుపోయా.

ఆయన బాగా పరీక్ష చేసి "వూపిరి తిత్తులు చెడిపోయినై" అన్నాడు.

'ఏందీ?'

"వూపిరితిత్తులు, వూపిరితిత్తులు."

"ఎందుకు చెడిపోయినై బాబూ"

డాక్టేరు చెప్పాడు. తప్పు నాదే అన్నాడు. నేను ఎప్పుడూ దాన్ని దుమ్ములో కూచోబెట్టానంట. ఆ దుమ్ము ముక్కుల గుండా లోపలకు వెళ్లి గుండెలు చెడిపోయినయ్యంట. అందులో జనం ఎక్కువగా తిరిగేచోట కూర్చో బెట్టగూడదంట. నేను దాన్ని అక్కడ కూర్చోబెట్టానంట. చేతులారా చేసుకున్నానంట. అదే అన్యాయం? జన లేనిచోట కూర్చుంటే పొట్ట నిండేది ఎట్లా? అప్పడప్పుడూ నా దగ్గరకు వచ్చి చెప్పులు బాగు చేయించు కునేవారు ముక్కుకి గుడ్డ అడ్డం పెట్టుకు వచ్చేవాళ్లు. ఎప్పుడన్నా అయితే సరిపోతుందిగాని ఎప్పుడూ రోడ్డుపక్కన కూర్చునే మాకెట్టా కుదు రుతుంది.–ముక్కుకి గుడ్డ అడ్డం పెట్టుకోవడం? దుమ్ములో పుట్టాం దుమ్ములో పెరిగాం. ఎక్కడని ముక్కుకి గుడ్డ అడ్డం పెట్టుకునేటట్టు?

ఏదైతే, ఎట్టాగయితే గుడిసెది కాలం చేసింది. దాని జబ్బుకి వున్నదంతా ఖర్చుపెట్టాను. నేనూ పిల్లలం మిగిగలాం. ఇక కొట్టు పెట్టాలనే ఆశలేదు. నాకిప్పుడు, చచ్చేదాకా బతకడం ఒకటే మిగిలింది. అక్కడే కూర్చుని చెప్పులు కుడుతున్నా, పెద్ద పిల్ల వచ్చి కూర్చుని నాకు తోడుపడుతూ వుంటుంది. అది అచ్చగా వాళ్ల అమ్మలాగే పాలిష్ చేస్తుంది. అప్పడప్పుడూ రోడ్డుమీద రేగే దుమ్ము జ్ఞాపకం వచ్చి గుండె గుభేలుమంటుంది. కాని ఏం చెయ్యను? దుమ్మును దాటి ఎక్కడికి పోయే టట్టు? దుమ్ములో పుట్టాం. దుమ్ములో పెరిగాం. దుమ్ములోనే చస్తాం.

* [ ఏప్రిల్, 1961 ] *

నిచ్చినట్లవుతుంది. ఇక పంట కాలువను ఆ తొవ్వకు రెండువైపులా చేసుకుంటే సరిపోతుంది." సూరన్న వివరణను ఆపాడు. గట్టయ్య మొకం కళకళలాడింది. చంద్రయ్య మళ్ళీ ఏదీ చెప్పాలని అనుకుంటున్నాడు. ఈలోపుగా రామనర్సయ్య లేచి నిలుచున్నాడు.

"ఆ చెప్ప రామ నర్సయ్య నీకు కూడా వివరాలు బాగానే తెలుసు కదా"! అని చంద్రయ్య అన్నాడు.

"సూరన్న గారికి నమస్తే!" అని సూరన్నను చూస్తూ నమస్కారం పెట్టాడు. రామ నర్సయ్య మాట్లాడాలనుకోవడంతో గట్టయ్య మొఖం మాడ్చు కున్నాడు. సూరన్న మొఖం అయిష్టతను ప్రకటిం చింది. ఇవన్నీ గమనిస్తూనే రామ నర్సయ్య మాట్లాడటం మొదలు పెట్టాడు.

"అది కాదే సూరన్నా...!... పంట కాలువను తొవ్వగా మారుస్తే మూడు. నాలుగు రెట్లు ఖర్చు పెరుగుతుంది. పైగా కాలువ అడుగంతా వంజుడు భూమి. తొవ్వే నిలువదు. ఇప్పుడున్న పంట కాలువ తీసేని తొవ్వకు రెండు వైపుల పంట కాలువ చేస్తే భూమి నాలుగంతలు నష్ట పోతం కదా!... ఇక ఖర్చు అందరు భరాయించాలనే మాట సరి ఐందే. మన మండి ఇంతకు ముందే పదిహేనేండ్ల కిందటనే నారాయణరెడ్డి దొర ఈ తొవ్వ గురించి నాగలికి యాభై రూ.ల చొ.న వసూలు చేసింది. ఆ డబ్బు ఏమైనట్టు? ఆ డబ్బును నారాయణ రెడ్డి దొర తిన్నాడా? లేదా తొవ్వ కోసం ఏమైనా యిచ్చిండా? ఇదంతా పక్కకుపెట్టినా ఎన్నో ఏండ్లు సుధాకర్‌రావు దొరతోటి మనమంతా పోరాడినం ఆ తొవ్వ కోసమే గట్ల సాధించుకున్న తొవ్వను మనం ఇప్పుడు ఎట్లా యిడ్సిపెడ్తమా? అది ఎంత వరకు సరి అయ్యిందో మీరే ఆలోచించండి' అని రామనర్సయ్య ముగించి కూర్చోపోతున్నడు. ఒక్క ఉదుటున గట్టయ్య లేచాడు. గబగబా అందరి మధ్యలోకి వచ్చాడు. రామనర్సయ్య, చంద్రయ్య లను మింగేటట్లా చూస్తూ.

'వీళ్ళే ఇదంతా చేసేది. గీ రామనర్సయ్యకు వెంకన్న దళానికి సంబంధం వుంది. నాకు రామ య్యకు ఉన్న పాత తగాదాలను ఆసరా చేసుకొని వాళ్ళందర్నీ ఎగెత్తాండు. మనకు తొవ్వ గావాలి. ఆ తొవ్వ ఎక్కడి నుండి ఉంటేంది? పాత తొవ్వే ఉండాలని ఉందా? ఇప్పటి వరకు ఏడావుగా ఉంది కాబట్టి నా భూమి నుండి నడిచినం. ఇప్పుడు పాలం చేసిన కాబట్టి నడువద్దని అంటున్న. ఒకవేళ మీరు కొంటె నడువనిత్తురా?' అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

'ఇగో గట్టయ్య నువు అడిగేదేదో అడుగుగాని వెంకన్న దళానికి సంబంధం ఉన్నదని మాత్రం అనొద్దు' రామ నర్సయ్య తీవ్ర అభ్యంతరం తెలు పుతూ అన్నాడు.

'ఎందుకు అనద్దు. అదేం అబద్ధం కాదే? రామయ్య కమ్యూనిస్టు పార్టీకి సూరన్న దళానికి పడదనేకదా నీవు రామయ్యకు మద్దతుగ వెంకన్న దళాన్ని తీసుకొచ్చినవు. ఇప్పుడు ఈ తొవ్వను ఆసరా చేసుకొని ఊరందరినీ ఎగేత్తున్నవ్. ఇదంతా అబ ద్ధమా?' గట్టయ్య ఉక్రోషంతో బదులిచ్చాడు.

'ఇగో గట్టయ్య నువ్ అనవసరంగా రామ నర్సయ్య మీదికి నూకుతున్నవు. మనం ఎన్నో ఏండ్లబట్టి ఆ తొవ్వల్నే కదా నడిచినం. ఆ తొవ్వ గురించి మనమంతా సుధాకర్ రావు దొరతోని కొట్లాడింది అబద్ధం కాదు కదా! నారాయణ రెడ్డి దొర ఆ తొవ్వకోసం నాగలికి 50 రూ.లు వసూలు చేసింది నీకు తెల్వంది కాదు. ఆ పైకం ఆ దొర ఏంజే సిండో ఎంతో మనకు తెల్వది. కాని నువ్వు గూడా ఆ తొవ్వలోనే నడిత్తివి. ఇప్పుడేమో నువ్ ఆ భూమిని కొన్నవు కాబట్టి నడవద్దని అంటే మంచిదా?' చంద్రయ్య జోక్యం చేసుకుంటూ వివ రణతో కూడిన ప్రశ్నలు వేశాడు. దానికి ఇంకా ఉక్రోషానికి గుర్రై ఆవేశాన్ని పెంచుకున్నాడు. చంద్ర య్యను రామ నర్సయ్యను మింగేసే విధంగా చూస్తున్నాడు. ఈ చూపుల్ని తప్పించుకుంటూ

'అది కాదు గట్టయ్య మన తొవ్వ పంచాయితీని నీవు సూరన్న దగ్గరకు తెచ్చుడు నాకు నచ్చలేదు. రెండు గ్రామ పంచాయతీలు ఎలా తీర్మానిస్తే అలాగే అనుకుంటిమి కదా. మల్ల నువ్వు దీన్ని సూరన్న కాడికి ఎందుకు తెచ్చినవు?' రామ నర్సయ్య మౌలిక ప్రశ్ననే లేవనెత్తాడు. దానితో గట్టయ్యతో పాటు సూరన్నకు కూడా కోపం వచ్చినట్లుగా ముఖ కవళికలు చెబుతున్నాయి.

'అదీ... అందుకే నీకు వెంకన్న దళానికి సంబంధం ఉన్నది కాబట్టే సూరన్న దళానికి మన తొవ్వ గురించి చెప్పదంటున్నావు. ఇప్పుడు బయట పడ్డావన్నమాట' గట్టయ్య లాజిక్కుతో రామ నర్స య్యపై దెబ్బతీయాలనుకున్నాడు. రామ నర్సయ్య దానికి జవాబుగా ఏదో చెప్పబోయాడు. కాని సూరన్న మాట్లాడవద్దని సైగచేయడంతో రామ నర్సయ్య ఆగిపోయాడు.

కూర్చున్న వాళ్ళంతా మౌనంగా విన్నారు. దళంతో కూర్చోవడం రామకిష్టకు, ఎల్లేష్‌కు కొత్త. మిగతా వారు పోయిన గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కూర్చున్నవాళ్ళే.

సూరన్న ఏమి మాట్లాడుతాడోనని అంతా ఆయ నవైపే చూస్తున్నారు. 'నేను ముందే చెప్పాను. అయినా మీరు కావాలని సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నారు' అని రామనర్సయ్యను, చంద్ర య్యను వేలితో చూపుతు అన్నాడు. దానితో వాళ్ళ మనస్సు చివుక్కుమన్నది. వాళ్ళేదో మాట్లాడాలని చూశారు. కాని సూరన్న చూపులు దాన్ని నీరుగా ర్చినవి. 'గట్టయ్య పేదతనం నుండి నిలదొక్కుకు న్నాడు అని అన్నాను. గట్టయ్య భూస్వామి కాదు అని మనకు తెలుసు. కాని భూస్వామి భూమిని కొన్నాడు. అయినంత మాత్రాన భూస్వామి అవు తాడా? కాదు. అయితే ఇప్పటి వరకు ఉన్న తొవ్వను ఒకపగ్గం పెట్టు దూరాన ఉన్న పంటకాలువలోకి మారుస్తాము. ఆ పంట కాలువను ఇప్పుడేసే



తొవ్వకు రెండు వైపులా చేసుకుందాము అన్నాము. అవును అది వంజుడు భూమి. ఖర్చు నాలుగురెట్లు అవుతుంది. అయితే ఏం? ఆ ఖర్చును ఆ తొవ్వ మీద నడిచే గ్రామాల ప్రజలంతా భరించాలి. ఇక కొత్తగా వేసే తొవ్వకు ఆ కాలువకు ఇరువైపులా ఉన్న వాళ్ళు భూమిని యివ్వాల్సి వుంటుంది. పాత తొవ్వలో ఎనిమిది మంది భూమిపోతే ఇప్పుడు 25 మంది భూమి పోతుంది. అయితే ఏం? తొవ్వ కోసం ఒక గట్టయ్యే ఎందుకు భరించాలి? ఆ 25 మందీ భరిస్తే తప్పు లేదు కదా? కావున ఇక నుండి మీరంత పాత తొవ్వలో నడుచుడు బందు చేయాలి. మీరంతా కలిసి కొత్త తొవ్వ వేసుకోవాలి. ఇది మా నిర్ణయం. ఈ ప్రజాకోర్టు తీర్పును ఎవరూ ధిక్కరించకూడదు. ఒకవేళ ధిక్కరిస్తే వారిని ప్రజాద్రోహులుగా భావిస్తాము' అని ఆగాడు.. వింటున్న వాళ్ళు శ్వాసవదిలారు.

సూరన్న రామనర్సయ్యను చూస్తూ...

'మీరు సమస్యను పెంచుతున్నారు. మా మాట వినకూడదని మీరు ముందే నిర్ణయించుకున్నారు. అందుకే ఈరోజు రామయ్య యిక్కడికి రాలేదు. అవును కదా?' మాకు తెలుసు మీరు వెంకన్న పార్టీతో ఉంటున్నారు. రామయ్య, నీవూ పాత రివిజనిస్టులు. ఇప్పుడు మీకు సాయుధ రివిజనిస్టులు దోస్తీ కావడంలో ఆశ్చర్యం లేదు. కాని యిప్పటి వరకు ఈ ఏరియాలో లేని నక్సలైట్లు వస్తే దానికి మీరే బాధ్యులు. మాకు వ్యతిరేకంగానే మీరు వెంకన్నను తీసుకొస్తున్నారు. అందుకే మీకింత ధైర్యం. మీరు గట్టయ్యకు వ్యతిరేకంగా ఏది చేసినా అది మాకు వ్యతిరేకంగా చేసినట్టే. కాబట్టి ఈ ప్రజాకోర్టులో మేము చేసిన తీర్పును అమలు చేయవలసిన బాధ్యత మీదే. అది ఏ కొంచెం పక్కదారి పట్టినా నువ్ భూమిమీద ఉండవు జాగ్రత్త' అని హెచ్చరించాడు. రామనర్సయ్య ఊహించని హెచ్చరికలను వినడంతో వణికిపోయాడు. అందులో సూరన్న హెచ్చరిక చేస్తే ఇక ఏమైనా ఉందా?

అంతా నిశ్శబ్దం. మళ్ళీ సూరన్నే మాట్లాడిండు.

'కాబట్టి కామ్రేడ్స్, ప్రజలారా! ఈ ప్రజాకోర్టు తీర్పును అమలు చేయడం మీ బాధ్యత. మేము ఎన్నో త్యాగాలకోర్చి పోరాడుతున్నాము. ఈ పోరాటంలో భాగమే ప్రజాకోర్టులు. కావున ఇక్కడి తీర్పును ఎవరూ ధిక్కరించకూడదు. అలా ధిక్కరిస్తే ప్రజాధిక్కారమే. ధిక్కరించిన వాళ్ళు ప్రజా శత్రువులేనని మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. దీన్ని అమలు చేయమని మిమ్మల్ని కోరుతున్నాము. ఇక మేము వెళ్ళొస్తాము. మీరూ వెళ్ళండి.'

'ఏమయ్యా... నువ్ దిగవా? మల్ల జమ్మికుంట కొస్తవా?' కండక్టర్ వేసే ప్రశ్నకు... 'ఆ... వావిలాల వచ్చిందా?' అంటూ బస్సును కలియజూసాడు. బస్సులో ఎవరూ లేరు. అందరూ దిగిపోయారు.... కండక్టర్ తననే చూస్తున్నాడు.

'నువ్విక్కడ దిగుతవా? బస్టాండు కాడ దిగుతవా?' కండక్టర్ చూపు సూరన్న దళ సభ్యుడు చూసినట్టుగా వుంది. భుజానికి వేలాడుతున్న బ్యాగు తుపాకిలా అనిపించింది. ఆ... ఆ... ఇక్కడే దిగుతా... దిగి ఎటూ చూడకుండానే ఎంపేడుకు పోయే బాటలోకి మళ్ళాడు.. కాళ్ళకు కళ్ళొచ్చాయి. తనెటు చూస్తున్నాడో తెలియదు. పరుగులాంటి నడక.

సూరన్న దగ్గర నుండి వస్తూ ఎల్లేష్ వేసిన ప్రశ్నలు ఎంతగొప్పగా ఉన్నవి.

'సూరన్న దళం ప్రజాకోర్టు అని చెప్పి హెచ్చరిక ఎందుకు చేయాలి? చంద్రయ్య చెప్పిన దాంట్లో ఎంతో నిజమున్నదని తోస్తున్నది కదా! సూరన్న గట్టయ్యను వెనకేసుకొస్తున్నాడు! రామనర్సయ్య చెప్పింది ఆలోచించకుండా... అనుమానించడం ఎంతవరకు సరైంది?'

ఎల్లేష్ వేసని ప్రశ్నలు విని తను ఎంత ఆశ్చర్యపోయాడు. అసలు నాకు తట్టనే లేదు ఆ ప్రశ్నలు...

'మనం ఈ తొవ్వ గురించి పట్టించుకోవాలి. లేకుంటే రామయ్య, గట్టయ్యల పంచాయతీలో ఈ తొవ్వ పంచాయతీ బాగమౌతది. దానితో రెండు గ్రామాల ప్రజలు ఘర్షణలో కూరుకుపోతారు' ఎంత ఊహించాడు. ఈ ఊహ ఎల్లేష్కు ఎలా తట్టింది?

నాకు ఆలోచించడం తెలిపిన ఎల్లేష్.. లేడా? లేడా? ఇక లేడా? ఒక్కసారే నీరసనపడి పోయాడు. ఇప్పుడు నేనెందుకు పరుగుతీయాలి?

ఎవ్వరితో పోటీ పడాలి? నా ఎల్లేష్ లేని జీవితపరుగు ఎందుకు?

(సశేషం)